W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-4-2025





03

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.



03

# వక్ఫ్ చట్టం మార్పులతో ముస్లింలకు రక్షణ

- పేదల ఆస్తుల పరిరక్షణే కేంద్ర లక్ష్యం
- బోర్డు అవినీతికి అడ్డుకట్ట వేయనున్న నూతన చట్టం
- బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి
- ఖమ్మం వేదికగా వక్ఫ్ చట్ట అవగాహన సదస్సు

ఒక్క ముస్లింల ఆస్తులే కాదు వారి గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో వక్ఫ్ చట్టం మార్పులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని మినార్ గ్రాండ్ హెూటల్‌లో జరిగిన "వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు"లో ఆయన టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.



06

# అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన

**మధిరలో రూ.72.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

వైరా నదిపై మహాదేవపురంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



# ఖమ్మంలో కవితకు ఘన స్వాగతం

- పువ్వాడ నాగేశ్వరరావుకు పరామర్శ
- ఎంపీ రవిచంద్ర నివాసంలో ప్రెస్ మీట్
- వేడుకలు... సమావేశాలకు హాజరు
- అడుగడుగునా బ్రహ్మరథం

ఖమ్మం, మహా

ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన గులాబీ శ్రేణులకు ఉత్సాహాన్నిచ్చింది. మాజీమంత్రి పువ్వాడ అజయ్ తండ్రి, సీనియర్ సీపీఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు ను, ఆర్ జేసీ కృష్ణ ను పరామర్శించారు. పలు వేడుకల్లో పాల్గొన్నారు. మీడియా సమావేశాలు నిర్వహించడంతో పాటు పలు సభల్లో పాల్గొన్నారు. కవిత పర్యటనతో క్యాడర్ లో జోష్ రాగా, ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు ఒరిగిందేమీ లేదంటూ మండిపడ్డారు.

09



02

FOLLOW: @ANNTELUGU

21-4-2025

WWW. EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు

# వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లింలకు వెలుగు

**పాత చట్టం పేరిట దోపిడీ: కొత్త చట్టమే మార్గం**

**మోదీ చట్టంతో ముస్లిం మహిళలకు గౌరవం**

**వక్ఫ్ బోర్డు ఆస్తులపై కొత్త చట్టం కఠిన పర్యవేక్షణ**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 20, మహా:** వక్ఫ్ బోర్డు చట్టం పునరాలోచన అవసరమని గతంలో పలువురు న్యాయ నిపుణులు, ముస్లిం మేధావులు వాదించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం మైనారిటీలకు మేలుకలిగించే దిశగా ఉందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాత చట్టం అమలును చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునేలా చేశారు, కానీ కొత్త చట్టం ముస్లిం మైనారిటీ మహిళలకు ప్రత్యేకంగా సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఆదివారం ఖమ్మం లో ఈ విషయంపై "వక్ఫ్ చట్ట సవరణ జన జాగరణ వర్క్‌షాప్" అనే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ప్రసంగించారు.

## పాత చట్టం పేదలపై భారమే

1925లో బ్రిటిష్ పాలకులు రూపొందించిన వక్ఫ్ చట్టం, 2013లో యూపీఏ హయాంలో మరింత స్థిరపడింది. కానీ దాని ప్రయోజనాలు కేవలం ధనిక ముస్లింలకే పరిమితమయ్యాయన్నది బీజేపీ వాదన. "వంద మందిలో 70 మందికి ఈ చట్టం అన్యాయం చేసిందని, మిగతా వారి ఆస్తులపై వక్ఫ్ బోర్డు ఇష్టారాజ్యం నడిపిందని" నేతలు విమర్శించారు. వక్ఫ్ బోర్డు అభిప్రాయమే చట్టంగా మారిన పరిస్థితుల్లో పేద ముస్లిం మహిళలు, యువతుల వివాహాలకు ఆస్తిలో హక్కులు లేక వేదన అనుభవించారన్న ఆరోపణలు బీజేపీ వర్క్‌షాప్‌లో వినిపించాయి. "పాపానికి కూడా తమ ఆస్తిలో హక్కు లేదంటూ వక్ఫ్ బోర్డు అనవసర నిర్ణయాలు తీసుకునేది" అని హైకోర్టు న్యాయవాది మౌనిక పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ముస్లింలపై దాడిగా చిత్రీకరించే ప్రయత్నాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్షాల కుట్ర ఉన్నదని కోటేశ్వరరావు ఆరోపించారు. "దేశాన్ని స్వాతంత్ర్యానికి తాకట్టు పెట్టిన నేతల డిఎన్ఏ పరీక్షిస్తే వాళ్లు భారతీయులా అనే అనుమానమే" అని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ చర్చకు దారితీసేలా ఉన్నాయి.

### ముస్లింలలో చైతన్యం కల్పించాలి

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు మౌనిక, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కన్వీనర్ ఇవి.రమేష్, ఇతర నేతలు మాట్లాడుతూ కొత్త చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలదే అని స్పష్టం చేశారు. ఇది ఓ సైనిక యాత్రగా భావించి పని చేయాలని పిలుపునిచ్చారు.

### పాలాభిషేకంతో మోదీకి అభినందనలు

ప్రముఖ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి వీడియో సందేశం ద్వారా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. వర్క్‌షాప్‌లో ప్రధాని మోదీ చిత్రపటా నికి పాలాభిషేకం చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలిం గేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు..

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

**ఖమ్మం - మహా:** తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని, నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ కుంభ కోణానికి పాల్పడిరదని, రూ.90 కోట్ల పెట్టుబడి పెట్టి, వేల కోట్ల ఆస్తులను దోచుకుంటుంటే న్యాయ వ్యవస్థ చూస్తూ ఊర్కుంటుందా?, అందుకే ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ జరుపుతుందని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలే కాదు ఇంకెవరున్నా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు, హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్, పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామ లింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, శ్రీదేవి పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 20, మహా:** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు మాజీ వార్డు నెంబర్ గాడిచర్ల నాగేశ్వరావు-వీరమ్మ కుమారుడు సురేష్ వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి నవదంపతులను ఆశీర్వదించారు. చేగొమ్మ గ్రామానికి విచ్చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా పెళ్లి చేసుకున్న నవదంపతులయిన సురేష్-శ్రీలత లను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడిగాలి కిషన్ రావు, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు , నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ , కాంగ్రెస్ నాయకులు మల్లిడి సత్యనారాయణ,మంకెన వాసు, పెంద్ర అంజయ్య , కొండా శ్రీనివాస్ రావు , అర్వపల్లి జనార్ధన్ , చేగొమ్మ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ శ్రీనివాస్, అశోక్, మలీడు సత్యనారాయణ గ్రామ నాయకులు, తదితరులు హాజరయ్యారు.

# ఎండలతో అలసిపోయిన కార్మికులు

**ఖమ్మం - మహా:** ఖమ్మం మున్సిపల్ కార్మికులు తీవ్రమైన వేసవి ఎండలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని టీయూసీఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కే. శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో కిన్నెర నారాయణ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ %డివిజన్ పరిధిలో సీతయ్య, కిషోర్ వద్ద పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలను ఉదయం 5 నుంచి 10 గంటల వరకూ మార్చాలని డిమాండ్ చేశారు. మజ్జిగ ప్యాకెట్లు, టోపీలను కూడా సమకూర్చాలని కోరారు. సమావేశంలో కాంతయ్య, ప్రసాద్, నాగరాజు, సంగమ్మ, శిరీష, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దేవుళ్ళు డాక్టర్లు



**వైరా,మహా :** నిజమైన సహచరులు అంటే తమ సొంత ప్రయోజనం కోసం కాకుండా ఒక ఉమ్మడి లక్ష్యం, సిద్ధాంతం కోసం కలిసి పనిచేసే వారు.వారందరూ ఒకే జట్టుగా కలిసి ఒకే దిశలో ఒకే భావనతో ఒకే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగేవారు.ఈ లక్షణాలన్నీ కలబోసి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని 118 నెలలుగా ఎంతోమందికి సేవ చేస్తూ ముందుకు సాగుతున్న వారే వైరా పట్టణ సిపిఎం పార్టీ నాయకులు. కన్ను తెరిస్తే జననం..కన్నుమూస్తే మరణం,జీవితం రెప్పపాటే అయినా మనిషి ఆయుష్షు వందేండ్లు.పుట్టక మొదలు చనిపోయేవరకు మనిషి ఎదుర్కొనే మానసిక,శారీరక ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.యాదృచ్ఛికంగా అపాయం సంభవిస్తే తప్ప అనారోగ్యం సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడేది వైద్యం మాత్రమే.అందుకే వైద్యం చేసేవారిని సాక్షాత్తు నారాయణుడితో పోలుస్తారు.ప్రాణదాతగా గౌరవిస్తారు.మృత్యుఒడిలోకి చేరే వారికి సైతం వైద్యులు ప్రాణం పోస్తారు.ఆధునిక వైద్యశాస్త్రంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలతో వైద్యులు ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు.వైద్యం వ్యాపారమయంగా మారిపోయిన ఈ రోజుల్లో కూడా ఆదర్శప్రాయమైన డాక్టర్లగా చీకటి భారవి,పిల్లలమర్రి సుబ్బారావు నిలిచారు.సేవే లక్ష్యంగా వీరందరూ ఏకమయ్యారు.2015 జూలై నెలలో మూడవ ఆదివారం సిపిఐ ఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీపీఐఎం కార్యాలయం బోడెంపుడి వెంకటేశ్వరరావు భవనం నందు బోడెంపుడి కళా నిలయం వైద్య శిబిరానికి కార్యరూపం దాల్చారు.

మహా పత్రిక
ann తెలుగు

# వక్ఫ్ చట్టం మార్పులతో ముస్లింలకు రక్షణ



**ఖమ్మం , ఏప్రిల్ 20. మహా:** ఒక్క ముస్లింల ఆస్తులే కాదు%ౌ% వారి గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో వక్ఫ్ చట్టం మార్పులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని మినార్ గ్రాండ్ హోటల్‌లో జరిగిన "వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు"లో ఆయన టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. "వక్ఫ్ బోర్డు గతంలో కొందరి చేతుల్లో ఒక సంస్థగా మారింది. వాస్తవానికి అది పేద ముస్లింల ఆస్తుల పరిరక్షణకు పనిచేయాల్సింది. అయితే పాత చట్టంలోని లోపాలు, వ్యవస్థల్లో ఉన్న అక్రమాలు కారణంగా లక్షల కోట్ల విలువైన భూములు ఆక్రమితుల చేతిలోకి వెళ్లాయి. ఇప్పుడు తీసుకొచ్చిన సవరణల ద్వారా ఈ దుస్థితికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది," అని ఆయన వివరించారు. కొత్త చట్టంతో వక్ఫ్ బోర్డు అధికారాలు పారదర్శకంగా వినియోగించబడతాయని, డిజిటల్ ఆధారాలతో రికార్డులను ప్రజల ముందుంచే వ్యవస్థ ఏర్పాటవుతుందని ఆయన తెలిపారు. "బీజేపీ ప్రభుత్వం ముస్లింల పట్ల నిబద్ధత చూపించడంలో వెనుక పడలేదు. మైనారిటీ సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి," అని పొంగులేటి వ్యాఖ్యానించారు.

"ప్రస్తుతం వక్ఫ్ బోర్డులపై నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం రికార్డుల లోపాలు, విచారణల లేటుగా నడవటం, బోర్డు సభ్యుల నియామకాల్లో పారదర్శకత లేకపోవడమే. అయితే, తాజా సవరణలతో ట్రిబ్యునల్ స్వయంప్రేరితంగా విచారణ చేపట్టగలుగుతుంది. ఇది చట్టపరంగా ఒక పెద్ద ముందడుగు," అని న్యాయవాదులు వివరించారు. అంతేగాకుండా, పేద ముస్లింలకు తక్షణ న్యాయం అందించేందుకు స్థానిక విచారణ సంస్థలు, డిజిటల్ ఆధారిత వ్యవస్థలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు మౌనిక సుంకర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, నున్నా రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, ఇవి. రమేష్ వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్కె. యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కూసుమంచి, ఏప్రిల్ 20, మహా:** కూసుమంచి మండల పరిధిలోని, పాలేరు గ్రామంలోని క్రాంతి విద్యా మందిర్ పాఠశాలలో 2005-2006 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాలేరు గ్రామంలోని గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. వెంకన్న, ఉపాధ్యాయులు డివిచారి, వెంకన్న, సైదులు, అంజి, వీరన్న నాయక్ లను శాలువాలతో సత్కరించి మెమొంటో జ్ఞాపికను అందజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో వారు చదువుకున్న రోజుల్లో సంఘటనలను గుర్తుచేసుకొని తమ జ్ఞాపకాలను నేమర వేసుకొని ఆనందించారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చైనా బార్డర్ లో ఐటీబీపీ జవాన్ గా విధులు నిర్వహిస్తు ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాలేకపోయినా 'దేశ్ కుమార్ నాయక్' ను గుర్తు చేసుకుంటూ జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ మిత్రునికి సందేశాన్ని పంపించారు. కుటుంబ సభ్యులతో హాజరై ఆటపాటలతో సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కరకగూడెం, మహా:** కరకగూడెం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం లక్ష్మీనారాయణ, చందా రాఘవులు, పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు వీసం సత్యనారాయణ, మండల నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్, శ్రావణ్, డేగల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**పినపాకలో..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం పినపాక మండలంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కోడిరెక్కల సత్యం, కొడిరెక్కల సమ్మయ్య, రెబ్బల వీరమోహన్ రావు, షేక్ నభి సాహెబ్, షేక్ పెంటు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**చింతకాని, ఏప్రిల్ 20(మహా):** నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 21వ తేదీ అనగా సోమవారం ఉదయం 9 గంటల మధిర రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కోరారు. మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించనున్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరుగునున్నట్లు తెలియజేశారు. మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు.

## విద్యుత్ అంతరాయం

**దమ్మపేట ,ఏప్రిల్20 మహా :** మండల పరిదిలోని గండుగులపల్లి, దురదపాడు, రెడ్యాలపాడు, గూడెం, జారే గుంపు ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని గండుగులపల్లి విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. ఉదయం 9 గ.ల నుండి మద్యాహ్నం 1గంటవరకు అంతరాయం ఏర్పడుతుందని, దీనికి రైతులు,గ్రామ ప్రజలు సహకరించవలసిందిగా అధికారులు కోరుతున్నారు.

## ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి

**తల్లాడ - మహా:** ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.



అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రార్థన మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

బూర్గంపాడు, మహా: బూర్గంపాడు మండలం సారపాక సుందరయ్య నగర్ లో నూతన ఏసుప్రభు ప్రార్ధన మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. అనంతరం ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో స్థానిక క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని పాస్టర్లు క్రైస్తవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు, మహిళ నాయకులు, యువజన నాయ కులు, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, మహా: అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామం కోరం వారిరి వీధిలో ఇందిరమ్మ ఇ%శీ% డ్ల లబ్ధిదారులు పాయం లక్ష్మి, కోరం పొట్టమ్మ, కోరం కుమారి ఇళ్ల నిర్మాణ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. బేస్ మెట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## యువకుడు ఆత్మహత్య



నేలకొండపల్లి, ఏప్రిల్ 20 మహా: ఖరీదైన మొబైల్ కొన్నందుకు తల్లిదండ్రులు మందలించారని...ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మం డలంలో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా కు చెందిన ధారవత్ రాజు (24) గత రెండు రోజుల క్రితం ఖరీదైన మొబైల్ ను కొనుగోలు చేశాడు. కాగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా అంత ఖరీదు పెట్టి ఎందుకు కొనుగోలు చేశావని..పైగా ఏ పని చేయటం లేదని.. తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నకు పాల్పడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం హస్పిటల్ చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసిదర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హస్పిటల్ పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# ఇందిరమ్మ చెరువు బాటతో చెరువులకు మహర్ధశ



దమ్మపేట ,ఏప్రిల్ 20 మహా : మండలంలోని నాగుపల్లి గ్రామానికి చెందిన ముసలి బంధం చెరువు ఫీడర్ కాలువ పనుల మరమ్మతులకు శ్రీకారం చుట్టి , ఆదివారం పనులు ప్రారంభించారు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు చెరువులను ఆయన సందర్శించారు. ఇటీవల అకాలంగా కురిసిన వర్షాలకు కొట్టుకుపోయిన కాలువలు ,కుంటలు మరమ్మతులు చేయించాలనే సంకల్పంతో ఇరిగేషన్ శాఖాధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నీటి లభ్యత పెరిగి సాగు విస్తీర్ణం పెరగడం , చెరువులు తిరిగి ప్రాణం పొంది గ్రామీణ నీటి వనరులు భూగర్భజలాలు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సురేష్ కుమార్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ కృష్ణ ,ఏఈఈలు కె కృష్ణ ,జి గోపాల్ రావు ,రావు గంగాధర్ రావు, కోటగిరి సత్యంబాబు , కుంపటి వేణు ,చిన్న శెట్టి యుగంధర్ , అత్తులూరి వెంకట రామారావు ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడుగా సత్యనారాయణ



నేలకొండపల్లి, ఏప్రిల్ 20 మహా: జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడుగా నేలకొండపల్లి కి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ మరోమారు నియమించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ చేతుల మీదుగా నియామకపు పత్రాలను అందించారు. 2025 నుంచి 2028 వరకు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు...తన పై నమ్మకంతో రెండో సారి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటి కి కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పై తన వంతు గా శక్తి వంచన లేకుండా. కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కనకరావు, కమటం రఘు, నేలకొండపల్లి మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలి



నేలకొండపల్లి, ఏప్రిల్ 20 మహా: భూ భారతి చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలం లోని రాయగూడెం, బోదులబండ గ్రామాలలో ఆదివారం రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి లు తనిఖీ చేశారు. రిజిష్టర్ నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యల పై దరఖాస్తులు వస్తున్నాయి అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భూ భారతి చట్టం పై క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న ఆ భద్రతా భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టం ను చేపట్టం జరిగిందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తస్లల్ హుస్సేన్. డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, గ్రామ పెద్దలు బోయిన వేణు, సూరేపల్లి రామారావు, తీగ రమణయ్య, పతానాపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆంధ్రా సిఎం జన్మదిన వేడకలు



**దమ్మపేట ,ఏప్రిల్20మహా :** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి ,విజన్ సాధకుడు ,తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారా చంద్రబా బు నాయుడు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో అభిమానులు వైభవంగా జరిపారు. తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షుడు ఎం.డీ.వలిపాషా ఆధ్వర్యంలో ,సీనియర్ నాయకులు గడ్డి పాటి సత్యం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాషా మాట్లాడుతూ తెలంగాణా స్ధానిక సంస్ధల ఎన్నికల్లో టిడిపి తమ సత్తా చాటుకోవడం ఖాయమన్నారు. తమ నాయకుడి జన్మదిన కార్యక్రమాలు ఇతర పంచాయతీ లలో కూడా చేశామని తెలిపారు. కార్యక్రమంలో దమ్మపేట హమాలీ సంఘం అధ్యక్షుడు భోగి సత్యం. తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు బంధం శ్రీనివాసరావు. నినాదపు మధుసూదన్ రావు. జంగిబిల్లి నాగరాజు. పామర్తి సర్వేశ్వరరావు. రాయల.వెంకటేశ్వరరావు. తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఇందిరమ్మ బడిబాట

**దమ్మపేట ,ఏప్రిల్20మహా :** మండలంలో పలు పాఠశాల ల్లో నేడు ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసబ్యులు జారె ఆదినారాయణ పాల్గొననున్నారు. ముందుగా ఉదయం 8గం.లకు మొండివర్రె లోని ప్రాధమిక పాఠశాల లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సరోజనాపురం ,నాగుపల్లి, నాచారం ,చలమప్పగూడెం ,తొట్టిపంపు ,మొద్దులగూడెం పాఠశాలలో వరుసగా కార్యక్రమాలు చేస్తూ మధ్యాహ్నం 11.గంటలకు వడ్లగూడెం చేరుకోనున్నారని క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ వట్టి వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొనాలని కోరారు.

## నా పెండ్లికి సీఎం సార్ రావాలి రాకపోతే పెళ్లి చేసుకోను



**కారేపల్లి, మహా:** తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని సీఎం వచ్చిన రోజే తన పెండ్లి ముహూర్తంగా పెట్టుకుంటానంటూ యువకుడు వైరా ఎమ్మెల్యేకు మాలోత్ రాందాస్‌నాయక్ విన్నవించాడు. కారేపల్లి మండలం మేకలతండాకు చెందిన భూక్యా గణేష్ కు సీఎం రేవంత్‌రెడ్డి అంటే వల్లమాలిన అభిమానం. తనకు పెండ్లి సంబంధాలు కుదిరాయని తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని ఆకాంక్షను యువకుడు వెలిబుచ్చాడు. దానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కృషి చేయాలంటూ గణేష్ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చాడు.దీనికి స్పంధించిన ఎమ్మెల్యే గణేష్ కోరికను సీఎం దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చారు.

## చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా పూజలు



**ఖమ్మం - మహా:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఖమ్మం నగరంలోని పాండురంగాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 2.3.4 డివిజన్లకు సంబంధించిన పాండురంగాపురం సెంటర్లో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై తెలుగుజాతి ముద్దుబిడ్డ తెలుగు ప్రజల ఆశాజ్యోతి యావత్ భారతదేశానికి మార్గదర్శకులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గుత్తా సీతయ్య అడహాకు కమిటీ కమిటీ సభ్యులు విజయ్ శ్రీనివాస్ గౌడ్ గుండె పిన్ని నాగేశ్వరావు మేకల సత్యవతి సవులం లావణ్య నల్లమల శ్రీనివాస్ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో కాంగ్రెస్ విఫల పాలన

**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన విఫలమైందని వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు హామీ గుప్పించి అమలు చేయక వంచించారన్నారు. కాంగ్రెస్ పాలన 15 నెలల లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రతి పని బహుజనుల బాగుకు చేసిందన్నారు.10 ఏండ్లలో రాష్ట్ర ప్రజలు నిశ్చింతగా ఉన్నారన్నారు. రైతు రుణమాఫీ చేయకుండా చేసినట్లు చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు. రైతు భరోసాఇవ్వలేని వారు ఇందిరమ్మ ఆత్మీయభరోసా అంటూ ప్రజలను మభ్యపుచ్చుతున్నారన్నారు.



# స్త్రీశక్తికి మిగిలింది... శిలాఫలకం ఒక్కటే!

## తల్లాడ మహిళల ఆక్రందనకు ఎవరు ఊరట..?

### అద్దె గదుల్లో మహిళా సంక్షేమ భవిష్యత్తు.. పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం

**తల్లాడ - మహా:** “మా కోసం నిర్మించిన భవనం... అక్కడ నేడు చిమ్మిన శిలాఫలకమే మిగిలింది. మా ఆశలన్నీ రాలిపోయిన పెంకుల్లా ఇదీ తల్లాడ మండలంలోని శ్రీలక్ష్మి మహిళా సమాఖ్య సభ్యుల వేదన. ఈ దేశంలో మహిళా సాధికారత గాలిలో నినాదంగా మారి పోయిందా? అని వింతగా అనిపిస్తుంది. ఎందుకంటే ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండల మహిళలు, మహిళా సంక్షేమ పథకాలకే ఆధారమైన కార్యాలయాన్ని అద్దె భవనంలో వర్షపు చుక్కలకు బలిగా, ఎండకు పొగిలే చాకిరీగా కొనసాగిస్తున్నారు.

### 2017 శంకుస్థాపన 2025 నాటికీ నిర్మాణం లేని నిర్మితి!

తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా 2017లో శంకుస్థాపన చేయబడిన ‘స్త్రీ శక్తి భవనము’ సర్వే నంబర్ 829/ఎ లో ప్రభుత్వ భూమిలో నిర్మించాల్సింది. రూ. 25 లక్షల నిధులు కేటాయించబడ్డాయి. కానీ ఎటో వెళ్ళిపోయినవి ఆ నిధులు, ఎక్కడో ఆగిపోయినది నిర్మాణం. నిర్మాణ పునాది కొట్టిన చోటే ఇప్పుడు మహా శిలాఫలకానికే పరిమితమైంది సాక్షిగా ఆ శిలా శబ్దం నేటికీ మూలుగుతుంది. ఇక్కడ పని చేసే 48 మంది యానిమేటర్లు, 1345 డ్వాక్రా సంఘాల కార్యకర్తలు, 7 మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్, ఏపీయంలు అన్నీ కలిసి ఒక అద్దె భవనంలో అనిశ్చితి మధ్య విధులు నిర్వహిస్తున్నారు. పైకప్పు శిథిలావస్థలో ఉండగా, గోడల నుంచి పొర్లుతున్న పెంకులతో ఉరికి ఉన్న ఉమ్మడి భయం %ఇదే తల్లాడ మహిళా కార్యాలయ చరిత్ర. జిల్లాలోని 19 మండలాల్లో నిర్మించబడిన స్త్రీ శక్తి భవనాలు నేటికి మహిళా అభివృద్ధికి కేంద్రాలుగా నిలుస్తున్నాయి. కానీ తల్లాడకు మాత్రం వెరసిన వంచన! ఇదేం దురదృష్టం? అన్నది అక్కడి మహిళలు నిలదీసే ప్రశ్న. “మా వంతు ఏమైంది, రాగమయి అమ్మ గారు మమ్మల్ని ఎందుకు మరిచారు?” అని నిలదీస్తున్నారు.

### వసతుల్లేక మహిళలకు అవమానంగా మారిన సమాఖ్య కార్యాలయం

త్రాగునీరు లేదు, మరుగుదొడ్లు లేవు, భద్రత ఉండదు, దుప్పట్లే తలదిండు, వరదలో వేగిన పుస్తకాలే ఫైళ్లుగా మారాయి - ఇదీ నేడు ఆ కార్యాలయ స్థితి. బయటినుంచి చూస్తే ఇది ఒక చిన్న వాడలో ఉన్న పాడుబడిన గుడిసె అనిపిస్తుంది. కానీ అక్కడే నిత్యం పథకాలు అమలు అవుతాయి, మహిళలు చేరతారు, భవిష్యత్తు కోసం కలలు కనుతారు.

### మాట ఇచ్చిన పాలకులు

2017లో శంకుస్థాపన చేయడం ఓ నాటకంగా మారిపోయింది. నాటి మంత్రి హామీ ఇవ్వడమే తప్ప, గడచిన ఏళ్లలో నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకెయ్యని విభాగాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా ప్రస్తుత ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ మౌనమే మహిళలకు మరింత బాధను కలిగిస్తోంది. “మా ఓటుతో గెలిచి వెళ్లిన వారు... మా సమస్యలపై కనీస శ్రద్ధ చూపించకపోవడం గాయంగా ఉంది” అంటున్న మహిళలు.

# అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన

## మధిరలో రూ.72.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క



**మధిర ఏప్రిల్ 20 మహా:** ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ.72.33 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధితోనే మెరుగుపడతాయని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిర ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకున్నారు. సిరిపురం గ్రామానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గ్రామ శివారులో మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. జూనియర్ కళాశాల ప్రాంగణం వరకు దారి వెంట బంతిపూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామస్తులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి యోగక్షేమాలు అడుగుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగారు. అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి, 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా నదిపై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. ఈ పథకం ద్వారా 16.40 క్యూసెక్కుల నీటిని వైరా నది నుంచి వచ్చి పోయడం వల్ల 952 ఎకరాల వ్యవసాయ భూములు సస్యశ్యామలం కానున్నాయి. . ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాకుండా, రైతు జీవితాల్లో ఒక దీర్ఘకాలిక మార్పుని తీసుకురానుంది. అదే విధంగా ఈ ప్రాజెక్టు వలన రైతు కష్టానికి ఫలితంగా పండిన పంటలు, వృద్ధి చెందిన ఆదాయం, మెరుగైన జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందనున్నాయి అన్నారు

అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకొని వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తికావడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని వారం, 15 రోజులు, నెల రోజులు పనుల పురోగతి లక్ష్యం నిర్దేశించుకుని దానిని చేరుకోవాలని సూచించారు. అనంతరం అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2500 లక్షల రూపాయలతో విస్తరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మధిరలో నేడు మెగా జాబ్ మేళా

మధిర నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా సోమవారం జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభిస్తారు. నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి నిర్వహించే ఈ జాబ్ మేళాకు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి 80 ప్రైవేటు కంపెనీలు రానున్నాయి. జాబ్ మేళా కు హాజరయ్యే అభ్యర్థులను వారి విద్యా అర్హతను బట్టి ఆ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో జరిగే ఈ మెగా జాబ్ మేళాకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గత వారం రోజుల నుంచి మెగా జాబ్ మేళాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు వాల్ పోస్టర్లు అంటించి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేశారు. అభ్యర్థుల పేరు నమోదు కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను కూడా ఏర్పాటు చేశారు. మధిరలో నేడు జరిగే జాబ్ మేళాకు నియోజకవర్గంలో నుంచి వేల సంఖ్యలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు,మహా:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. పలురైతాంగ సమస్యలపై సంబధిత అధికారులతో చరవణిలో మాట్లాడి, రైతులకు మేలుచేకూరేలా,రైతులు లబ్ధిపొందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు,ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్లె ప్రజల గొంతు.. మళ్లీ కేసీఆరే కావాలి!



**మధిర - మహా:** మధిర మండలంలో ప్రజా సందేశానికి అర్థవంతమైన వేదికగా నిలిచింది మాటూరు గ్రామం. కేసీఆర్ పాలనకు తిరిగి అవకాశమివ్వాలని ప్రజల ఆకాంక్ష స్పష్టంగా వ్యక్తమైందీ సభలో. మాటూరులోని కేసీఆర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు జెండా ఎగురవేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. “కేసీఆర్ పాలనలో ప్రతి పల్లెకు ప్రభుత్వ పథకాలు అందాయి. ప్రతి ఇంటికి రేషన్, పింఛన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి కార్యక్రమాలు చేరాయి. రైతన్నలతో పాటు పేద ప్రజలకు కూడా భరోసాగా నిలిచింది బీఆర్ఎస్ పాలన. అయితే, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది” అంటూ మండిపడ్డారు కమల్ రాజు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, యువత, రైతులు పాల్గొనడం గమనార్హం. మాటూరు మాజీ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, బొగ్గుల భాస్కర్ రెడ్డి, మేడిశెట్టి నాగేశ్వరరావు, పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**కరకగూడెం, మహా:** ట్రాక్టర్ బోల్తాపడి కౌలూరు గ్రామానికి చెందిన మలకం రమేష్ అనే వ్యక్తి కి తీవ్రగాయాలయ్యాయి.వెంటనే అతనిని చికిత్స కోసం కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



మహా పత్రిక
ANN తెలుగు

## పల్లెలో సమస్యల పరిష్కారం పోరాటం



**కారేపల్లి, మహా:** ప్రభుత్వం పల్లెలకు నిధులు విధిలించక పోవటంతో సమస్యలతో కూనరిల్లుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సీపీఐ(ఎం) సర్వేలతో వెలికి తీస్తుందన్నారు. పల్లెలో పారిశుధ్యం పడకేసిందని, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు సరిగా లేక జనం అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పధకాలు దరఖాస్తులకే పరిమితమైనాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అసంబద్ధంగా జరిగిందని, ఇల్లు లేని వారికి ఇందిర్మఇల్లు రాలేదన్నారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో ప్రభుత్వ పధకాలు అందలేటం లేదన్నారు. రైతు రుణమాఫీ 40 శాతం మందికి ఇవ్వకుండా పూర్తి అయినట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ,కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, ఎస్కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే



**మహబూబాబాద్ - మహా:** మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారు మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై దుర్గాదేవి అలుపేరగని పోరాటాలు



**కారేపల్లి, మహా:** మహిళల సమస్యలపై కొండపల్లి దుర్గాదేవి అలుపేరగని పోరాటాలు చేసిందని ఐద్వా కారేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొండెబోయిన ఉమావతి అన్నారు. ఆదివారం కారేపల్లిలో అమరజీవి దుర్గాదేవి 3వ వర్ధంతిని నిర్వహించారు. దుర్గాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు కేఎల్ నర్సింహరావుకు సతీమణిగా అండదండలు ఉంటూ ఐద్వాలో కీలక భూమిక పోషించారన్నారు. మహిళ సంఘం నిర్మాణంలో దుర్గాదేవి పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఆమె అనుసరించిన మార్గంలో మహిళ సమస్యల పరిష్కారంకు పోరాటాలు చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు ఇదిగాని శారద, చిత్తారు రమాదేవి, మేకల మౌనిక,,రమ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జేసి కృష్ణకు కవిత పరామర్శ

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ను ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా కృష్ణ పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్మోల్ ప్లే స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### చిన్నారులతో నృత్యాలు చేసిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు,మహా:** మణుగూరు డివి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం అన్మోల్ ప్లే స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం చిన్నారులు కల్చరల్ ఆక్టివిటీస్ డ్రెస్సులతో అలరించి నృత్య ప్రదర్శనలు చేశారు, చిన్నారుల కోరిక మేరకు ఎమ్మెల్యే చిన్నారులతో నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. అనంతరం కల్చరల్ యాక్టివిటీస్ లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ...అన్మోల్ ప్లే స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ కార్యక్రమానికి రావడం చాలా సంతోషకరమని విద్యార్థులు ఆటపాటలతో అలరించాలని ఇంతటి గొప్పటి కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. చిన్నపిల్లలు ధైవంతో సమానమని, పేరెంట్స్ పిల్లలను రెగ్యులర్గా స్కూల్స్ కి పంపాలని పిల్లల భవిష్యత్తును మార్చేది విద్య మాత్రమేనని అన్మోల్ ప్లే స్కూల్ మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్కూల్ పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



# అకస్మాత్తుగా తాలిపేరు నీరు విడుదల..

## నీటమునిగిన ఆదివాసీ కూలీల గుడారాలు

**చర్ల, మహా:** చర్ల తాలిపేరు ప్రాజెక్టులోని నీరు అకస్మాత్తుగా దిగువకు వదిలివేయడంతో దిగువన మిర్చి కోతల కోసం వచ్చిన ఛత్తీస్ ఘడ్ ఆదివాసీ కూలీల తాత్కాలిక గుడిసెలు నీటిలో మునిగాయి. తాలిపేరు ప్రాజెక్టు అధికారులు అకస్మాత్తుగా ఆదివారం ఉదయం ఒక గేటును ఒక అడుగుమేర ఎత్తి 200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో తేగడ వద్ద గోదావరిలో కలిసే ప్రాంతం నీట మునిగింది.





# కవితకు ఘన స్వాగతం

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన గులాబీ శ్రేణులకు ఉత్సాహాన్నిచ్చింది. మాజీమంత్రి పువ్వాడ అజయ్ తండ్రి, సీనియర్ సీపీఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు ను, ఆర్ జేసీ కృష్ణ ను పరామర్శించారు. పలు వేడుకల్లో పాల్గొన్నారు. మీడియా సమావేశాలు నిర్వహించడంతో పాటు పలు సభల్లో పాల్గొన్నారు. కవిత పర్యటన తో క్యాడర్ లో జోష్ రాగా, ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు ఒరిగిందేమీ లేదంటూ మండిపడ్డారు. వానల్లో తడిసి ముద్దైన తెలంగాణ రైతులను పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘాటైన విమర్శలు చేశారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా వర్షాలు దంచికొడుతుంటే, రైతుల పంటలు నీట మునిగిపోతున్నా, ప్రభుత్వానికి చలనమే లేకపోవడం దారుణమని ఆమె ఖమ్మం జిల్లా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఒక్కరైనా రైతుల బాధలు విని, సహాయం చేసేందుకు ముందుకు రాలేకపోవడం రాష్ట్ర పాలనలో ఉన్న విశృంఖలతను బహిరంగం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. “ముఖ్యమంత్రి పోస్ట్ అంటే బాధ్యత. ఉప ముఖ్యమంత్రి అంటే ప్రజల పక్షాన నిలవాల్సిన స్థానం. కానీ ఈరోజు ఖమ్మం జిల్లాలో మంత్రులు అధికారం కోసం ఆధిపత్య పోరులకే పరిమితమై, రైతుల పక్షాన ఒక్క మాట కూడా పలకడంలేదు” అని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లా అంటే కామ్రేడ్ల ఖిల్లా. అయితే ఈరోజు అధికారంలో ఉన్నవారే ప్రభుత్వంపై ప్రశ్నించకపోవడం బాధాకరమని ఆమె వాపోయారు. అధికారంలో ఎవరు ఉన్నా, ప్రజా సమస్యలపై నిలదీయడం కమ్యూనిస్టుల ధర్మమని గుర్తు చేశారు. కవిత పేర్కొన్న అంశాల్లో మరొక ముఖ్యమైనది %-% కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు వర్షాలు వస్తే జిల్లా అధ్యక్షుల్ని ఫోన్ చేసి పరిస్థితిని అడిగేవారని గుర్తు చేస్తూ, ప్రస్తుత సీఎం మాత్రం జపాన్ పర్యటనలో ఇంటర్నెట్ లేదేమో అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతుల పంటలకు ఎకరానికి రూ.20,000 నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేసిన ఆమె, మామిడికాయలు కూలిపోయి రైతులు విలవిలలాడుతున్న పరిస్థితిని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు భరోసా, ఆత్మీయ పథకాల పేర్లే మిగిలిపోయాయని, వాటి ప్రయోజనం ఇప్పటికీ పలు కుటుంబాలకు అందలేదని విమర్శించారు. “రైతు రుణమాఫీ గురించి చెప్పిన ప్రతీ మాట అబద్ధమేనని నిరూపితమైంది. ఇప్పటికీ 60 శాతం రైతులకు రుణ మాఫీ అమలుకాకపోవడం ఘోరం. నాలుగు లక్షల మంది వ్యవసాయ కూలీలకు ‘ఆత్మీయ పథకం’ హామీగా ప్రకటించి మరిచిపోయారు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల వేడుకలో ఖమ్మం ప్రజలు భారీగా హాజరై తమ మద్దతు తెలిపాలని ఆమె పిలుపునిచ్చారు. ఇది ప్రజాస్వామ్యానికి, ప్రజల సమస్యల పట్ల బీఆర్ఎస్ నిబద్ధతకు గౌరవ సూచకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యుడు రవిచంద్రతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



